
సురేష్ మూవీస్
మండే గుండెలు
నిర్మాత: డి. రామానాయుడు
దర్శకత్వం: కె. బాపయ్య

సురేష్ మూవీస్

"మండే గుండెలు"

నిర్మాత :

డి. రామానాయుడు.

దర్శకత్వం :

కె. బాపయ్య.

విడుదల :

కోస్తా జిల్లాలు : లక్ష్మి చిత్ర

రాయల సీమ : నవ భారత్ ఫిలింస్

తెలంగాణా : విజయ - సురేష్ పిక్చర్స్

కర్నాటక : గోకుల్ కంబైన్స్

ఒరిస్సా : రవి శంకర్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్

సురేష్ మూవీస్

"మండే గుండెలు"

అత్యాశలకు పోకుండా, ఆశయాలను వదలకుండా, ఉన్నదానితో సరిపెట్టుకోగలిగిన మనిషి ఉన్నత లోకాలకు పోగలుగుతాడు. కాని, నాగరాజు దానికి పూర్తిగా వ్యతిరేకుడు. ధనమే మనిషికి మరో ప్రాణం, దాన్ని సంపాదించటానికి అవసరంలేదు నీతి నియమం, అడ్డురావు న్యాయం ధర్మం అన్నది అతని గట్టినమ్మకం. అతనికి యిద్దరు మగపిల్లలు, భార్య మీనాక్షి నిండు చూలాలు.

నీతినియమాలకు, న్యాయధర్మాలకు ప్రతినిధి కాంట్రాక్టర్ దేవీప్రసాద్. అతని పెద్ద కొడుకు కళ్యాణ్ అయిదేళ్ళవాడు, చిన్న కొడుకు మోహన్ రెండేళ్ళ పసివాడు. మోహన్ కాన్పులో భార్య శారదకు మతి భ్రమించడం వలన ఆవిడ ఆస్పత్రిలోనే వుంచబడింది. మంచివాళ్ళ వంచలోనే కష్టాలకు కాన్పులొస్తాయన్నట్లు అనుకోకుండా ఒకనాడు కళ్యాణ్ కారు ఏక్సిడెంట్‌లో మరణించాడు, ఈ స్థితిలోనే శారదాదేవికి మతి స్థిమితం ఏర్పడి, ఇంటికి తిరిగి రాబోతుందని తెలిసి దేవీప్రసాద్ మరీ కృంగిపోయాడు, అప్పుడు అతని మేనేజరు సత్యం .... ఇంచుమించు చనిపోయిన కళ్యాణ్ వయసేవున్న ఒక పిల్లవాడ్ని కొనితెచ్చి, శారదాదేవిని నమ్మించవచ్చని సూచించగా దేవీప్రసాద్ అంగీకరించాడు.

ఒక్క దెబ్బకు రెండు పక్షులన్నట్లు — నాగరాజు మీనాక్షిని మోసగించి, ఆమె వేలిముద్రలు సంపాదించి, వాటిని విడాకుల పత్రాలుగా మార్పించి, కాళ్ళుపట్టుకుని భార్య బ్రతిమాలినా కరగక కర్కశంగా ఆమెను నెట్టేసి, చట్ట ప్రకారం ఒక బిడ్డ తన వద్దే పెరగాలనిచెప్పి, పెద్ద కొడుకుని తీసుకుని వెళ్ళి, ముక్కూ — మొహం తెలియని సత్యంకు అమ్మేశాడు. ఆ డబ్బుతో తన సమాధికి తానే పునాది కట్టుకున్నాడు. అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భర్త కోర్టు సాక్ష్యంతో తనను వదిలి వేయడంతో ఆ క్షణంలో—

మీనాక్షి గుండెల్లో చెలరేగిన మంటలే "మండే గుండెలు". వాటిని చల్లార్చ గలిగిన వాళ్ళే పిల్లలు. ఆ నమ్మకంతోనే మీనాక్షి బ్రతికింది, ఒక ఆడపిల్లకు ప్రాణం పోసింది, రాణి అని పేరు పెట్టుకుంది. రాత్రింబవళ్ళు కష్టపడి, విధిని ఎదిరించి, రాము – రాణిలను కాలేజీలో చేర్పించింది. అప్పటికే ఆమె పూర్తిగా అలసిపోయింది. అనారోగ్యం ఆమెలో చోటు చేసుకుని, రక్తం రూపంలో బయటపడింది. దాన్ని చూసి బెదరిపోయిన రాము డాక్టర్ల దగ్గరకు వెళ్ళి, తల్లిని బ్రతికించ రమ్మని కాళ్ళావేళ్ళా బ్రతిమాలాడు. కానీ, డబ్బు విదల్చందే కాలు కదల్చమని వాళ్ళు నిర్మొహమాటంగా అతని మొహం మీదే తలుపులు మూశారు. ఆ క్షణంలో – రాము గుండెల్లో చెలరేగిన మంటలే "మండే గుండెలు" వాటిని చల్లార్చగల మార్గాలే మోసాలు. ఆ నమ్మకంతోనే రాము కొత్త జీవితాన్ని ప్రారంభించాడు, పక్క–దారులగుండా నడక సాగించాడు.

చదువుల్లో, ఆటల్లో పోటీగా కళ్యాణ్‌కు వచ్చిన పేరు దేవీప్రసాద్ పేరు ప్రఖ్యాతుల్ని ఇనుమడింపచేసింది. కాలేజిలో చదువుతున్న మోహన్‌కి రాణితో పరిచయ మేర్పడింది. అది ప్రేమగా మారింది.

నాగావళి డామ్ టెండర్‌కోసం జరిగిన పోటీలో దేవీప్రసాద్ గెలవటంతో కాంట్రాక్టర్ నాగరాజులోని నాగుపాము పడగ విప్పింది. అది రమేష్ అనే ఇంకో బురద పాముతో చేతులు కలిపింది. నాగావళి డామ్‌కి సరఫరా చేసే ముడి సరుకుని కల్తీచేసి, దేవీప్రసాద్‌ను దెబ్బ కొట్టించాలని, ఆ దుష్ట ద్వయం మధ్య ఒక ఒప్పందం కుదిరింది.

రాము వాటలో లత అనే కొంటె కాలేజి పిల్ల తారసిల్లింది. పద్మలక్ష్మి అనే అటుంటాంబులాంటి ఆడపిల్ల కళ్యాణ్‌కి ఎదురయింది. ఈ జంటల మధ్య మంటలకు తావే లేదు, ప్రేమకు లోటేలేదు. వారి సాంగత్యంలో నెలలు రోజులుగా, రోజులు గంటలుగా, గంటలు నిమిషాలుగా కాలం పరుగులు తీసింది!

దేవీప్రసాద్ కడుతున్న నాగావళి డామ్ పూర్తయ్యే సమయంలో పగిలిపోయింది. ఎదురుచూడని ఆ సంఘటనకీ, ఎదురు దెబ్బలా ప్రభుత్వం ఇచ్చిన ఒత్తిడికీ దేవీప్రసాద్ మంచం పట్టాడు, ఏదో మోసం జరిగుంటుం

పని కళ్యాణ్‌తో చెప్పి వాపోయాడు. కన్నకొడుకు మోహన్‌ని, ఉన్న ఆస్తిని కళ్యాణ్‌కి అప్పగించి కన్నుమూశాడు. కాల ప్రవాహంలో కలిసి పోయాడు. కానీ, కళ్యాణ్ తన కొడుకు కాదని చివరిక్షణానైనా చెప్పని అతను మహనీయుడు. దైవాంశసంభూతుడు. ఒకనాడు కళ్యాణ్‌కు ఒక కుర్రవాడిని సత్యం దేవీప్రసాద్‌కు కొని ఇచ్చిన అగ్రిమెంటు దొరికింది, అతనిలో అనుమానం మొలకెత్తింది, సత్యాన్ని నిలదీసింది. గత్యంతరం లేక సత్యం కళ్యాణ్ గత చరిత్రను వివరించాడు. కన్నబిడ్డను కాసుల కోసం అమ్మేసినందుకు తల్లిదండ్రులమీద, దేవుడులాంటి దేవీప్రసాద్‌ను పొట్టన పెట్టుకున్నందుకు ఈ సంఘంమీద ఆ క్షణంలో కళ్యాణ్ గుండెల్లో చెలరేగిన మంటలే "మండే గుండెలు".

కళ్యాణ్ గుండెల్లోని మంటలు చల్లారాయా? రాము దృక్పథంలో మార్పు వచ్చిందా? దుష్టుడు నాగరాజు శిక్షింప బడ్డాడా? మీనాక్షి బ్రతికిందా? విడిపోయిన ఆమె కుటుంబం కలిసిందా? మనసులు కలసిన జంటలు ఒకటయ్యాయా! ఇది సుఖాంతమా? విషాదాంతమా? అన్న ప్రశ్నలకు జవాబే "మండే గుండెలు" చిత్రం.

పాటలు

పాట 1

రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఇది ప్రేమ సామ్రాజ్యం
ఇది మన్మథ సామ్రాజ్యం
ప్రతి హృదయం ఒక సింహాసనం
ఒక రాజు రాణి పట్టాభిషేకం ॥ఇది ప్రేమ॥

అతడు : ఈ జంటలలో మనమొక జంటై
ఒక గంటైనా వుంటే చాలు
ఆమె : ఈ జంటలకే జేగంటలమై
మనముంటాము పది కాలాలు ॥ఈ జంటలలో॥

అతడు : అందుకే వున్నవి పొదరిళ్ళు
ఆమె : పొదరిళ్ళకు వున్నవి పోకిరి కళ్ళు ॥ఇది ప్రేమ॥
ఈ పువ్వులలో జత పువ్వులమై
చిరు నవ్వులమై వుందాము
అతడు : ఈ వచ్చికలో మన మచ్చికలో
మలి వెచ్చదనం చూదాము
ఆమె : వెచ్చదనాన్నే తెచ్చాము
అతడు : అది యిచ్చుకునేందుకే వచ్చాము ॥ఇది ప్రేమ॥
ఆమె : చిగురాకులలో విరిరేకులలో
ఎదపై మనుపై వుందాము
అతడు : బిగికౌగిలిలో తొలి మైకములో
సగము సగమై పోదాము ॥చిగురాకులలో॥
ఆమె : అందుకే వున్నది యవ్వనమూ
అతడు : ఈ యవ్వనమందే అనుభవమూ ॥ఇది ప్రేమ॥

పాట 2 రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఈడే ధీర వీర శూర భీమసేనుడు
పిడిదెబ్బ కెవడైనా దిమ్మతిరిగిపోతాడు
భలే రోషగాడు మహా మోసగాడు
సూదల్లే వస్తాడు దబ్బనమై తేలాడు ||ఈడే||

అతడు : ఒక్క మాటలో రేపావు మోహాన్ని
ఒక్క చూపుతో కదిపావు హృదయాన్ని ||ఒక్క మాటలో||

ఆమె : అది ఆగనంటుందా ఇది పోరు పెడుతుందా ||అది ఆగనం||
రెంటికీ వెయ్యనా కౌగిలింత కళ్ళాన్ని ||ఈడే||

అతడు : ఎగరేసుకు పోతాను బంతిలాగ
ముద్దు చేసుకుంటాను ముద్దబంతిలాగ ||ఎగరేసుకు||

ఆమె : చూచుకుంటాలె నిన్ను పైటలాగ ||చూచుకుంటాలె||
దాచుకుంటాలె తాళి బొట్టులాగ ||ఈడే||

అతడు : నువ్వు "ఊ" అంటె ఊపుతా లోకాన్ని
నువ్వు "సై" అంటె దింపుతా స్వర్గాన్ని ||నువ్వు ఊ||

ఆమె : నీలోకం నాతోనే నా స్వర్గం నీలోనే ||నీ లోకం||
రెండు కలిసి వున్నవి రెండు జతల కళ్ళలోనే ||ఈడే||

పాట 3 రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

బంగారానికి సింగారానికి
కుదిరింది ఈనాడు బేరం
అసలిచ్చేసి వడ్డీకోసం
పడుతూంది పడరాని గారాం ||బంగారానికి||

ఆమె : కాచే చెట్టును కాచేవాడికి కాయలు దక్కాలి
కన్నెపిట్టను గట్టుకు చేర్చిన కాళ్ళకు మొక్కాలి ||కాచే||

అతడు : చేసిన మేలుకు చెమ్మగిల్లిన కళ్ళను చూడాలి ||చేసిన||
అది చెప్పలేని పెదవులు పెట్టిన ముద్దులు పండాలి ||బంగారాని||

ఆమె : చీరల రంగులు ఎన్నైనా దారంతోటే నేసేది
తీరనికోరిక ఏదైనా మారాంచేసే గలిచేది
అతడు : వయసే గారాం పొయ్యేది మనసే మారాం చేసేది
గాజులచేతుల తాళంతోనే కళ్యాణమేళం మోగేది ॥బంగా॥
ఆమె : చిటపటలాడె చినుకులు కలిసే వరదై వచ్చేది ॥చిటపట॥
అతడు : చిరుబురులాడే చిలిపితనాలె వలపుగ మారేది ॥చిరుబురు॥
ఆమె : కొండకు పక్కన కోనుంటేనే నిండుగ వుండేది ॥కొండకు॥
అతడు : ఒకటికి పక్కన ఒకటుంటేనే రెండొకటయ్యేది ॥బంగారానికి॥

పాట 4 రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

అతడు : స్నానాల గదిలో సంగీత మొస్తుంది ఎవడికైనా
చన్నీళ్ళు పడగానే సంగతులు పలుకుతాయి ఏ పాటకైనా
జిలు జిలు మంటున్నాయి నీళ్ళు
చలి చలి అంటుంది ఒళ్ళు ॥జిలు॥
చెలి వచ్చి ఇవ్వాలి కౌగిళ్ళు
నులివెచ్చనౌతాయి చన్నీళ్ళు
ఆమె : జిలు జిలు మన్నాయా నీళ్ళు
చలి చలి అంటుందా ఒళ్ళు ॥జిలు॥
ఎవరొచ్చి యిచ్చారు యిన్నాళ్ళు
నులివెచ్చనయ్యేటి కౌగిళ్ళు ॥జిలు॥
అతడు : తలదాక మునిగాక చలి తీరిపోతుందిగానీ
తలుపవతలే వున్న చెలివచ్చి ముంచేసిపోనీ ॥తలదాక॥
ఆమె : మునిగేది గంగని ముంచేది రంభని అనుకోని ॥మునిగేది॥
మునిగిచూడు అంటావు చలి వట్టి గిలిలాంటిదేనని ॥జిలు॥
అతడు : సబ్బేసుకున్నాను తెరవలేకున్నాను కళ్ళు
చెంబెక్కడున్నదో చెప్పేసి తలుపేసి వెళ్ళు ॥సబ్బేసు॥
ఆమె : మంటెత్తితే వున్న మత్తంత దిగుతుంది నీకు ॥మంటెత్తితే॥
తిక్కా గిక్కాపోయి చక్కంగ వస్తుంది చూపు ॥జిలు॥

పాట 5 రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఆమె : చల్లాచల్లని చందమామ
ఇలా వేడెక్కిపోతే ఎలాగమ్మ ॥చల్లాచల్లని॥
అత్తమీద కోపం దుత్తమీద చూపేది
అన్యాయం అన్యాయం చల్లారమ్మా ॥అత్తమీద॥
॥చల్లాచల్లని॥

దిబ్బరొట్టె వున్నాది తినుకోను
చేప పులుసున్నాది నంజుకోను ॥దిబ్బరొట్టె॥
తినిచూడు ఒకసారి రవ్వంత
దెబ్బకు దిగుతుంది వేడంత ॥తినిచూడు॥
దిగకుంటె నీమీద ఒట్టేను
తినకుంటె నేనీడె చస్తాను ॥దిగకుంటె॥

అతడు : అల్లారల్లరి సత్యభామ — అసలే
వేడెక్కి వున్నాను ఊరుకోవమ్మా ॥అల్లారల్లరి॥
అత్తమీద కోపం చూపేందుకు
నాకు దుత్తల్లే నువ్వే దొరికావమ్మా ॥అత్తమీద॥ ॥అల్లారల్లరి॥
దిబ్బరొట్టెకన్న నీ బుగ్గలున్నవి
చేప పులుసుకన్న నీ పెదవులున్నవి ॥దిబ్బరొట్టె॥
రెండిట్లో చల్లార్చే గుణమున్నది
ఊపెక్కించే ఉసిగొల్పే దుడుకున్నది ॥రెండిట్లో॥
చవి చూడమంటావా రవ్వంత
నెమరేసుకుంటావు రాత్రంత ॥చవిచూడ॥
॥చల్లాచల్లని॥ ॥అల్లారల్లరి॥

పాట 6 రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : సుశీల, బాలసుబ్రహ్మణ్యం, మాధవపెద్ది రమేష్

సాంబయ్య : ఒరే కారా వీరయ్యా
వీరయ్య : ఏరా సారా సాంబయ్యా ॥ఒరే॥
సాంబ : ఊరిముందర చేను కాకుల్లపాలు
ఊరిలో వియ్యమూ కయ్యాలపాలు ॥ఊరి॥

వీర : తెలిసి ఈ సంబంధం చేసుకున్నాము ॥తెలిసి॥
చేసుకుని చెంపలు వేసుకున్నాము ॥ఒరే॥

సాంబ : ఒరే బావగారూ ఏం చూశారూ ?

వీర : తమరేం మొరిగారు ?

సాంబ మొరిగేది కుక్కరా !

వీర : తమలా ఎంచక్కా కూసేది గాడిదరా !

సాంబ : కాదని ఎవరన్నార్రా

వీర : కానిదేంటో చెప్పరా

సాంబ : మీ అబ్బాయి మగవాడేకాదు గడ్డాలు మీసాలు లేవు

వీర : మీ అమ్మాయి ఆడదేకాదు ఇంతవరకు బిడ్డనే కనలేదు

సాంబ : నీకు తగ్గైన కోడలు కావాలని తెలియక పిల్లను ఇచ్చానురా

వీర : నువు గడ్డాలు మీసాలె చూస్తావని తెలియకే గొరిగించి
తెచ్చానురా ! ॥ఒరే॥

వరలక్ష్మి ; పెద్దోళ్ళ జగడాలు పిల్లోళ్ళ కష్టాలు

మోహన్ ; వెళ్దాము గదిలోకి వేసుకుంటాం తలుపులు ॥పెద్దోళ్ళ॥

వరలక్ష్మి ; తలుపులకు వున్నాయి సందులు
సందులకు వున్నాయి కళ్ళు

మోహన్ ; మా కొద్దు మా కొద్దు ఈ పడకటిళ్ళు
ఈ పట్టె మంచాలు

సాంబ ; మనలాంటి ముసలాళ్ళ కొరువాళ్ళు

వీర : తెలుసులేవోయ్ !
ఒరే సాంబయ్యా అంతేనంటావా ?

సాంబ ; అంతేరా అంతే వీరిగా

వీర ; సరే అయితే
వివాహ భోజనమ్ము వింతైన పాయసమ్ము
వియ్యాలవారి విందు తిందామురారా ముందు ॥వివాహ॥

సాంబ : విందెందుకయ్యా మనకు మందుంటె గొంతు తడుపు ॥విందెందు॥

వీర : మందేసి నువ్వు దొర్లు మర్దించుతాను ఒళ్ళు ॥ఒరే॥

సాంకేతిక నిపుణులు

కథ – గుహనాథన్ మాటలు – జంధ్యాల
పాటలు – ఆచార్య ఆత్రేయ
సంగీతం – కె. వి. మహాదేవన్ సహాయకుడు – పుహళేంది
ప్లేబాక్ – సుశీల, బాలసుబ్రహ్మణ్యం, మాధవపెద్ది రమేష్
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫి – ఎ. వెంకట్
ఆపరేటివ్ కెమెరామన్ – చెంగయ్య
ఎడిటర్ – రవి కళ – జి. వి. సుబ్బారావు
స్టంట్స్ – యం. యస్. దాస్ నృత్యములు – సలీం, శీను, హీరాలాల్
స్టిల్స్ – చిట్టిబాబు దుస్తులు – కృష్ణ మేకప్ – పోతరాజు
సాంగ్స్ రికార్డింగ్ అండ్ రీరికార్డింగ్ – ఎ. ఆర్. స్వామినాథన్
డైలాగ్స్ రికార్డింగ్ – సతీశన్. మోహన్, రమణ, శివరావు.
పబ్లిసిటీ డిజైన్స్ – ఈశ్వర్ ప్రెస్ రిలేషన్స్ – జగదీష్ బాబు
ప్రొడక్షన్ కంట్రోలర్ – యస్. మొహిద్దీన్
ప్రొడక్షన్ మేనేజర్ – ఆర్. పొన్నుస్వామి
అసోసియేట్ డైరెక్టర్ – కె. మురళీమోహనరావు
అసిస్టెంట్ డైరెక్టర్స్ – జి. రాజేంద్రప్రసాద్, యు మల్లిబాబు, బి.ఎ,
ఆఫీస్ ఇన్ ఛార్జి – రమణ. కృష్ణమూర్తి, యం. టి. యస్
ప్రోసెసింగ్ – ప్రసాద్ ఫిలిం లాబొరేటరీస్
స్టూడియోస్ – వాహిని. ఎ.వి.యం – ఆర్ట్ అసిస్టెంట్ – పి. సాయికుమార్

సహాయకులు

కెమెరా – డి. వెంకట రమణ ఎడిటింగ్ – హరిబాబు
దుస్తులు – సత్యనారాయణ, శ్రీనివాస్ హరి, నారాయణ
మేకప్ – సుబ్రహ్మణ్యం, దాస్ సౌండ్ – వెంకటేష్
ట్రాన్స్‌పోర్టు – రమణయ్య, కుమరన్, గోవిందరాజన్, దొరై, వెంకటేశ్వరరావు
సెట్ అసిస్టెంట్స్ – ఆర్ముగం, రాంబాబు
ప్రొడక్షన్ అసిస్టెంట్స్ – పెరియస్వామి, స్వామినాథన్, నరసింహన్
జూనియర్ ఆర్టిస్ట్స్ సప్లయర్ సూర్యనారాయణ


SM
సురేష్ మూవీస్
మండే గుండెలు
నిర్మాత: డి. రామానాయుడు
దర్శకత్వం: కె. బాపయ్య
సంగీతం: కె. చక్రవర్తి
సీడెడ్: నవభారత్